తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం 19.08.2025 | పేజీలు : 08




# సౌరవిద్యుత్ ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలి

**త్వరితగతిన ఆయా శాఖల వారీగా రూపొందించాలి**

**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృ ష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు మంగళవారం సాయంత్రం లోపు ఆయా శాఖల వారీగా నివేదికలు రూపొందించి సమర్పించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలలో వీటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు వీలుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల భవనాల పూర్తి వివరాలను నిర్దేశిత నమూనాలో పొందుపరుస్తూ, మంగళవారం సాయంత్రం లోపు సమర్పించాలని, సౌర ఫలకాల ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, విద్యుత్ కనెక్షన్ తదితర వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కలెక్టరేట్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాష్పూర్ గ్రామంలో జన్మించారని. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారని. గోల్కొండ కోటపై 12,000 మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్ భువనగిరి ప్రాంతాలను జయించారని. భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు పాల్గొన్నారు.



# అమాత్యా.. ఆలకించండి

- **మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని పరిష్కరించాలి**
- **ప్రజా సమస్యలపై బిజెపి నిరసన దీక్ష**
- **బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము**

మంథని(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం మండల సమస్యల పై బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షకు ముందు భార త రాజ్యాంగ నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నిరసన దీక్ష ప్రారంభించిన అనంతరం కమాన్ పూర్ మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ సమస్యలను తెలుపుతూ "ప్లే కార్డులను" ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము మాట్లాడుతూ.. పాలకులు మారుతున్న, ప్రభుత్వం మారుతున్నప్పటికి కమాన్ పూర్ మండల అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే కమాన్ పూర్ మండలం జనాభా పరంగా ఐదోవ పెద్ద మండలంగా ఉండేదన్నారు. మంథని నియోజకవర్గంలోనే దాదాపు 60 వేల ఓటర్లు కలిగి ఉండడంతో ఎక్కడ కమాన్ పూర్ మండలం నియోజకవర్గాల పునఃర్విభజనలో నియోజకవర్గంగా ఏర్పడుతుందోనని విభజించారన్నారు. మండలంలో వ్యవసాయ భూములకు వెళ్లే రహదారులను గుర్తించి మెటల్ రోడ్లు వేయాలన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి ఆదర్శనగర్ అంబేద్కర్ విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఆఫ్ గ్రేడ్ చేయాలన్నారు. అలాగే మండలంలోని పలు అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, ఇందుకు సంబందించి నిధులను ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబును కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ నిరసన దీక్షలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, ఇరుగురాల పోచం, మల్లారపు అరుణ్ కుమార్, బొంపల్లి మొండయ్య, వడ్లకొండ తిరుపతి, మట్ట మల్లేష్, బర్ల సది లతో పాటు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరవళ్లు తొక్కుతున్న మంజీరమ్మ

- **నిజాంసాగర్ నుండి 15 గేట్లు ఎత్తివేత**
- **శ్రీరాంసాగర్ నుండి నీటి విడుదల**

పూర్తి వివరాలు మెయిన్‌లో..







# హోంగార్డు కుటుంబానికి అండగా ఉంటాం

**ఎస్పీ మహేష్ బి. గీతే. • కుటుంబానికి ఆర్థిక సహాయం**



**రాజన్నసిరిసిల్ల బ్యూరో (జనంసాక్షి):** హెూంగార్డుగా విధులు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్ కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ మహేష్ గీతే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెూంగార్డ్ శివకుమార్ కుటుంబానికి 55 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకుమార్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ యాదగిరి, రమేష్ శివకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి):** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 69 అర్జీలు వచ్చాయని. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని రిపోర్ట్ ను కలెక్టరేట్ లో అందించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్, కలెక్టరేట్ ఏఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 52 ఫిర్యాదులు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 18 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు,లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## “సర్దార్ సర్వాయి పాపన్న”జీవితం స్ఫూర్తిదాయకం

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో,18.(జనం సాక్షి).** సర్దార్ సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అట్టడుగు వర్గాల ప్రజల పక్షాన సర్వాయి పాపన్న పోరాడిన తీరును కొనియాడారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ బీ.సీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజాం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యానా రాయణ గౌడ్ పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అనాధ అమ్మకు అపన్న హస్తం అందించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనం సాక్షి)**అనాధ అమ్మకు ఆపన్న హస్తంగా నేనున్నా అంటూ స్పందించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ లో గత పది రోజుల నుండి వానలో తడుచుకుంటూ ఉంటున్న వృద్ధురాలికి అండగా ఆపన్న హస్తం గా ఉంటానని కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. అనాధగా కామారెడ్డి రైల్వే స్టేషన్లో ఉంటున్న విషయాన్ని తెలుసుకున్నారు. విషయం గమనించి వెంటనే రైల్వే స్టేషన్ కి బయలు దేరారు. తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆమె పూర్తి వివరాలు తెలుసుకొని, కామారెడ్డి జిల్లా శిశు సంక్షేమ అధికారి కాల్ చేసి మాట్లాడారు అలాగే, వృద్ధురాలు ఆరోగ్యం పట్ల, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూప రిండెంట్ తో మాట్లాడి స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసు పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స అయ్యే వరకు అక్కడ ఉండి ఆసుపత్రి సిబ్బందితో బాగా చూసుకోవాలని కోరారు, ఆరోగ్యం గురించి మమ్మల్ని సంప్రదించాలని సంప్రదించాలని కోడారు కోరారు. అవసరం అయినా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వృద్ధురాలికి దుస్తులు, ఆహారం అందించారు. మాజీ చైర్మన్ వెంట ఎస్సై వినయ్ కుమార్, బండారి శ్రీకాంత్, యూత్ సభ్యులు నర్సోలా మహేష్, శశి, ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన

◆ **గౌడ సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్**




**వీణవంక ఆగస్టు18( జనం సాక్షి )** వీణవంక మండల కేంద్రంలోఅన్ని గ్రామాల గౌడ సంగం అధ్యక్షులు గీత కార్మికులు వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల గౌడ సంగం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్,మండల గౌడ సంఘం ఆధ్వర్యంలోమన బహుజన వీరుడు సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని రఘునాథ్ పల్లి మండలం లోని ఖిలాశపూర్ గ్రామంలో సర్వమ్మ -ధర్మన్నల ఏకైక సంతానం1650 సంవత్సరంలో జన్మిచినాడు.గౌడ జాతి లో పుట్టి గోల్కొండ కోటను ఏలిన రాజు అయినందుకు గౌడ జాతి గర్వపడాలి అని17వ శతాబ్దంలోనే బహుజనులకు రాజ్యాధికారం తెచ్చిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని కొనిఆడారు.అనంతరం మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాల్లో గౌడ కులస్తులు సర్వాయి పాపన్న జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ సంఘ మండల అధ్యక్షులు తిప్పని సమ్మయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి బుర్ర రాములు గౌడ్, గౌరవ అధ్యక్షులు పల్లె రాజమల్లు గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొంగోని రాజయ్య గౌడ్,ని యోజవర్గ అధ్యక్షుడు నల్లగొని రాజారాం గౌడ్,మండల వైస్ ప్రెసిడెంట్ మెడగొని మొగిలి,తాళ్లపల్లి మహేష్ గౌడ్,చేపూరి మొగిలి, రాపర్తి సతీష్,మ్యాడగొని శ్రీనివాస్,తాళ్లపల్లి రాజు,తిప్పని మొగిలి,సంపత్ గౌడ్,ఒల్లాల శ్రీకాంత్,తోపాటు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు నల్లగొని రమేష్.బొంగోని రాజయ్య. పైడిమల్ల శ్రీనివాస్. పూదరి అనిల్. నల్లగొని కొండల్. బొంగోని రాయమల్లు. బాలసాని సంపత్. పాపగౌడ్. చెపురి మొగిలి. చెపురి రాజు. పుదారి సదానందం. బత్తిని నరేష్. దులం సమ్మయ్య . పొన్నం కొండల్. పెరుమాండ్ల రాజేందర్. తో పాటు మండల గీత కార్మికులు పాల్గొన్నార

# కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లా డుతూ...ధీరత్వానికి ప్రతీక, పీడిత జనుల కోసం, బహు జనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహా యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, గౌడ సంఘం మహిళ నాయకురాలు పొన్నం లత, పడాల మేఘన, ఏఎంసీ డైరెక్టర్లు దాసరి గట్టయ్య, ఇరుగురాల సంతోష్, నారగోని సతీష్ గౌడ్, మల్యాల సంతోష్ గౌడ్, కాడిపల్లి సుమన్, చాట్ల గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతి, గడ్డం రాజ మహేందర్, గర్రపల్లి వెంకన్న, దాసరి రామస్వామి, బత్తిని శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మోగిన రాజన్న ఆలయం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి)** శ్రావణ మాసంలో చివరి సోమవారం కావడంతో వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.హర హర మహా దేవ,శంభో శంకరా అంటూ భక్తులు చేసిన నినాదాలతో ఆలయ పరిసరాలుమార్మోగాయి. సోమ వారం తెల్లవారుజామునే భక్తులు రాజన్న ఆలయ దర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. భక్తులు శివ సత్తుల పూనకాలతో ఊగిపోయారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లిం చుకునేందుకు క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. కోడే మొక్కులు చెల్లించుకున్న భక్తులకు 6 గంటల సమయం పట్టినట్లు తెలిపారు. అనంతరం స్వామివారిని దర్శించుకు న్నారు. సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపి దర్శనం క్యూ లైన్లు భక్తుల తో బారులు తీరాయి. గర్భాల యంలో భక్తుల ఆర్జిత సేవలను రద్దు చేసి భక్తులకు లఘు దర్శనానికి మాత్రమే అనుమ తించారు. శాశ్వత కళ్యాణంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి)**వేములవాడలోని కొరుట్ల బస్ స్టాండ్ వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని పోరాటం చేశారన్నారు.వారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నేడు హైదరాబాద్ నడి బొడ్డున వారి విగ్రహానికి భూమి పూజ చేశార న్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి మార్గదర్శకృతం ఉండేలా కుల గణన జరిగింద న్నారు. సామా జిక న్యాయం కోసం అనాడు సర్వా యి పాపన్న ఉద్యమించినట్టు ఈనాడు బహుజనులు కలుపుకొని రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్లు సాధించుకోవడానికి అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజు, వైస్ చైర్మన్ నాయకులు పులి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీకి ఘన నివాళులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి)**వేములవాడలోని సుభాష్ నగర్ లో సోమవారము సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు.బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొని యాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ అన్నారు. ఆయన వెంట భాజపా నాయకుడు సంటి మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి :** ఈ నెల 27న బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ %https://policeportal.tspolice.gov.in/index.htm% ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్ఠించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 18 జనం సాక్షి** ...బడుగు బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమనీ నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి స్థానిక గౌడ కులస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలపై జరిగిన అన్యాయాలపై పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనియాడారు. అనంతరం స్థానిక గౌడ కులస్తులు ఎస్ఐ భార్గవ్ గౌడ్కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు సంతోష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, విట్టల్ గౌడ్,మురళి గౌడ్,యాదగిరి గౌడ్,శ్రీధర్ గౌడ్,వంశీకృష్ణ గౌడ్,మధు గౌడ్,సాయ గౌడ్,మచందర్ గౌడ్,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మంథని మండల కాంగ్రెస్ నాయకులు, గౌడ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు అయిలి ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ ధీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, రాజిరెడ్డి, గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, ఎరుకల సురేష్, పోగుల సాగర్ గౌడ సంఘం నాయకులు టి.రాజు, పూదరి సమ్మయ్య గౌడ్, మాచిడి మోహన్, పోన్నం చంద్రయ్య, మాచిడి సదాశివ్, భీముని రాములు, మాచిడి లింగయ్య, కొండ్ర శ్రీనివాస్, వేగోల్లపు చిన్న శంకర్. తాటి శ్రీనివాస. ఆరెళ్ళి మల్లయ్య మాచిడి కిష్టయ్య తాళ్లపల్లి సత్యనారాయణ, మాచిడి బాపు, తాటి శ్రీదర్, తాటి శంకర్, మాచిడి బాపు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**గంభీరావుపేట ఆగస్టు 18( జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల గౌడ సంఘం అధ్యక్షులు చేరాల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.375 వ జయంతి సందర్భంగా పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధులు ... మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు. ఆ మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాపగారి వెంకటస్వామి గౌడ్, బంగ్లా రాజు గౌడ్, బంగ్లా సుదర్శన్ గౌడ్, పాపగారి రాజు గౌడ్, నరేష్ గౌడ్, బిక్షపతి గౌడ్, లక్ష్మీపురం రాజు గౌడ్, సాయాబ గారి స్వామి గౌడ్, అంజా గౌడ్,అరవింద్ గౌడ్, గుర్రం నాగరాజుగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఖుషిగుంపుల కిషన్ గౌడ్, నాగరాజు గౌడ్, శివ, రంజిత్ గౌడ్, ఉదయ్ గౌడ్, పాప గారి శ్రీనివాస్ గౌడ్,సురేష్ గౌడ్, నరేష్ గౌడ్, బంగ్లా నరేష్ గౌడ్, నవీన్ గౌడ్, రెడ్డి మల్ల రాజనర్సు, ఎగదండి స్వామి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# గౌడ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనం సాక్షి)**సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవాలను కామారెడ్డి టిసిఎస్ డిపో నెంబర్ 1 అధ్యక్షులు బండారి రాజా గౌడ్, ఆధ్వర్యంలో గౌడ కుల బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గారి జయంతి ఉత్సవాలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ల గల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఉత్సవాలు అత్యంత వైభవంగా సోమవారం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు బండారి రాజా గౌడ్, గోపి గౌడ్, హరికిషన్ గౌడ్,మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల గురించి చేసిన పోరాటాలను కొనియాడారు. గౌడ కులస్తులకు పాపన్న ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు హరి కిషన్ గౌడ్, గోపి గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడిపాక బాలరాజు గౌడ్, మరియు సొసైటీ డైరెక్టర్లు రెడ్డి పేట రామచంద్ర గౌడ్,నారాయణ గౌడ్,శివరాం గౌడ్, ప్రదీప్ గౌడ్,అమర్ గౌడ్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గొడిశాలలో మోడీ కానుకగా సైకిళ్లు పంపిణీ





**సైదాపూర్ ఆగస్టు 18( జనం సాక్షి)** మండలం, లోని గొడి శాల గ్రామంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంన గర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని "మోడీ గిఫ్ట్"గా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి త్రిపుల్ ఐటీలో ఎక్కువ సీట్లు పొందాలని, భవిష్యత్తులో సంజయ్న్న గర్వపడేలా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి విరమల్ల రవీందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సత్యనారాయణ,వేణు, రవీందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. మోడీ తీసుకున్న నిర్ణయాలు సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయి. ఆయన సేవలు ఆదర్శప్రాయమైనవి" అని తెలిపారు. అలాగే, బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని ప్రశంసించారు కష్టపడి చదివితేనే జీవితంలో సుఖం ఉంటుందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు సేవ చేయాలని నాయకులు సూచించారు .కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎలాబోతరం మాజీ సర్పంచ్ సంపత్ రెడ్డి యువమోర్చా నాయకులు పెరుమాండ్ల భరద్వాజ, ప్రకాష్ రెడ్డి సత్యం దాసరి కుమారస్వామి అనిల్ నాగరాజు రవికుమార్ కిరణ్ మధుకర్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్‌కు స్ట్రక్చర్డ్ శిక్షణ తరగతులు ప్రారంభం




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 18 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఏంవిటిసి ఆద్వర్య ంలో సింటార్స్ నందు ఫ్రంట్ లైన్ సూపర్వైజర్‌ల స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు ప్రారం భమయా ్యయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జీఎం బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. 18 నుండి 30వ తేది వరకు రెండు వారాలపాటు ఆర్జీ-2 ఏరియాకు చెందిన హెడ్ ఓవర్‌మెన్స్, ఓవర్‌మెన్స్, మైనింగ్ సర్దా ర్స్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్స్‌కు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతు ంద న్నారు. గనులలో ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించే విధంగా ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర ఎంతో ఉంటుందని, మారుతున్న కాలంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ పున:చరణ తరగతుల ద్వారా పనిలో నైపుణ్యత పెంపొందించుకునే విధంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం ఎస్.మధుసూదన్ మాట్లాడుతూ...ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల గనుల లో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు ఎస్ఓపి, ఎస్పి ంపిలను తప్పని సరిగా అమలు చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా రక్షణాధికారి ఎంవి టిసి ట్రైనింగ్ మేనేజర్ అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ విశ్వనాధ రెడ్డి, ఫంట్ లైన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు

## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనంసాక్షి) :**ప్రపంచ మానవతా దినోత్సవం సందర్బంగా సోమవారము వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో ఎల్సిఐఎఫ్ కో ఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్ డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాల హెచ్ఎం విఠల్, లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు డిక్షనరీలు సద్వినియోగం చేసుకొని భాషలో సమస్యలను సులభతరం చేసుకోవాలన్నారు.నాలుగవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న150 మంది విద్యార్థులకు డిక్షనరీలను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూక్య బన్నాజీ, క్లబ్ కార్యదర్శి పాశం నర్సింహా రెడ్డి,అక్కినపల్లి అజయ్ కుమార్, చిలుపూరి రాములు,పాఠాశాల ఉపాధ్యాయులు రమేష్, రవీందర్, రమేష్, రజిత, లక్ష్మీనారాయణ, పల్లవి, నీరజ,రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో క్షయ వ్యాధి అవగాహన

**గంభీరావుపేట ఆగస్టు 18 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని పిహెచ్ సిలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ గంభీరావుపేట ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 161 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 30 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 26 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రే రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్క్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో లో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రమేష్,టి.బి సూపర్వైజర్ మహిపాల్, టిబి నోడల్ అమరావతి, శిల్ప, ఏఎన్ఎం లు విజయ, జ్యోతి, ప్రమీల మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## బహుజనులకు పోరాటస్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**మంథని, (జనంసాక్షి) :** బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్థార్ సర్వా యి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నవా బులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్బంగా మంథని లోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. 375 ఏండ్ల క్రితమే సర్థార్ సర్వాయిపాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాసా పూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలా దని ఆయన వివరించారు. దేశంలో మహా నీయుల చరిత్రను తెలియనీయకుండా కప్పి పుచ్చే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నా యని మనం ఆలోచన చేస్తే అర్థం అవుతుం దన్నారు. తెలంగాణ ఉద్యమం మూలంగానే అనేక మంది మహనీయులు వెలుగులోకి వచ్చారని అన్నారు. చాకలి ఐల మ్మ, కొమురం భీం, దొడ్డికొమురయ్య, సర్వా యి పాపన్న లాంటి మహనీయులను స్మరించు కోవడానికి ఉద్యమమే కారణం అన్నారు. మహనీయుల స్పూర్తితో తెలంగాణాన్ని ఏలా సాధించుకు న్నామో అదే స్పూర్తితో గోల్కొండ ఖిల్లాను సర్వాయి పాపన్న ఏలాడన్నాడు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వందశాతం ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

## "మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 7 రోజులు జైలుశిక్ష , రూ.10,000 జరిమానా"

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి కరీంనగర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడు రోజుల జైలు శిక్ష , రూ.10,000 జరిమానా విధించింది.రాజస్థాన్‌కు చెందిన నర్సిరామ్ (40), తండ్రి లాలారామ్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి, సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజర పరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి రవీందర్ రెడ్డి, నిందితుడు తెలంగాణ మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం నేరం చేసినట్లు నిర్ధారించారు. దీంతో నిందితుడికి ముడు రోజుల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. శిక్ష అమలు నిమిత్తం నిందితుడిని కరీంనగర్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మంజీరనది వరదతో ముంపుకు గురైన పంట పొలాలు

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 18 జనం సాక్షి...**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంతో నాగిరెడ్డిపేట మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంతాల గ్రామాలలో వేలాది ఎకరాలలో వరి పంట పొలాలు నీట మునిగాయి.సంగారెడ్డి జిల్లాలోని సింగూర్ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా సుమారు 60 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో పాటు మండలంలోని పోచారం ప్రాజెక్టు భారీగా పొంగిపొర్లుతుండడం,మెదక్ హలది వాగుద్వారా లక్ష క్యూసెక్కుల నీరు నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి వెళుతుంది.దీనితో నిజంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండి బ్యాక్ వాటర్ ద్వారా మంజీరా నది వరద నీటి ద్వారా నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్, వాడి, పోచారం,మాల్తుమ్మెద,గోలి లింగాల,నాగిరెడ్డిపేట ,బం జారా తండా,లింగంపల్లి,వెంకంపల్లి, తాండూర్,మాసానిపల్లి, ఆత్మ కూర్, జలాల్పూర్, ఎర్రారం గ్రామాలలో శుక్రవారం రాత్రి నుండి వేలాది ఎకరాలలో వరి పంట నీట మునిగాయి.దానితో రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.మండలంలో సుమారు 3000 ఎకరాల పంటలు నీటి మునిగినట్లు రైతులు తెలుపుతున్నారు.వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న ఏపువచ్చిన వరి పంటలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంజీరా నది పరివాహ ప్రాంత గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.మంజీరా నది వరద ముంపుకు గురైన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేయించి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఇట్టి విషయమై స్థానిక కాంగ్రెస్ నాయకులు ముంపు గురైన పంట పొలాలను పరిశీలించి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా జూకల్



ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో చర్చించి 15 గేట్లను ఎత్తివేయించి వరద నీటిని దిగువకు పంపారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు చరవాణితో రైతులు భారీ వరదలకు భయపడవద్దని ,భరసతో ఉండండి నేనున్నానంటూ ధైర్యం నింపారు.స్థానిక నాయకు లు ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించాలని రైతులకు అండగా ఉండి ధైర్యం నింపాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శరవాణి ద్వారా తెలిపారు.స్థానిక ఏవో సాయికిరణ్,ఎమ్మార్వో శ్రీనివాస్ ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించి పరిస్థితిని సమీక్షిం చారు.రైతులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పంట పొలాల వద్ద ఉన్నటువంటి బోర్ మోటార్ వద్ద సాటర్ డబ్బాలను తిప్పల మీద వెళ్లి తీసుకొచ్చుకుంటున్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

◆ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన నాగారం మాజీ సర్పంచ్ శ్రీధర్ రావు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలోని రేపల్లె వాడ నుండి ఎలుకలపల్లి వయా గోదావరిఖని పంచాయతీ రాజ్ రోడ్డు ఇటీవల కురిసిన దెబ్బతిని, రవాణ సౌకర్యానికి ఇబ్బందిగా మారిందని, వాహన దారులు ప్రమాదాల బారిన నేపథ్యంలో ఈ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ నాగారం లింగాల మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అలాగే సబ్బితం నుండి పేరపల్లి వయా రొంపికుంట నాగారం, లింగాల రెండు కల్వర్టు పంచాయతీరాజ్ రోడ్డు చెడిపోయిందని, ఈ మార్గం వెంట గోదావరిఖని నుండి పెద్దపల్లికి బస్ సౌకర్యం కలదని, భారీ వర్షాలకు రోడ్డు ఈ మూడు చోట్ల చెడిపోవడం వలన బస్సు ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్టు వాహదారులకు ప్రమాదకరంగా మారాయన్నారు. వెంటనే పంచాయతీరాజ్ రోడ్డుకు మరమ్మత్తులు చేయించగలరని, ఇరువైపులా ఉన్న చెట్లకు తొలగించాలని శ్రీధర్ రావు వినతి పత్రంలో కోరారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18,(జనంసాక్షి) :** రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మండల గౌడ సంఘ అధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సోమవారం గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గంట శ్రీహరి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు గౌడ సంఘం నాయకులు, సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గంట కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి ప్రతీక అంటూ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమన్నారు. రాజకీయ, ఆర్థిక సాంఘిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దాంలోనే బడుగుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని అన్నారు. గ్రామాల్లో పాలకులు ఇష్టారాజ్యంగా పన్నులు వేస్తుంటే ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి పాలకులకు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను, వరంగల్ కోటను జయించిన వీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, గంట బాలకృష్ణ గౌడ్, బొల్లం రంగా గౌడ్, పందిల్ల లింగం గౌడ్, గంట బాల గౌడ్, గంట ఆంజనేయులు గౌడ్, గంట బుచ్చా గౌడ్, గంట చిన్న ఎల్లా గౌడ్, గంట సతీష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట రవీందర్ గౌడ్, బుచ్చి లింగి సంతోష్ గౌడ్, గౌడ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా పాపన్న మహారాజ్ జయంతి వేడుకలు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 18 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 375వ జయంతి వేడుకలు జై గౌడ్ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షుడు పండరి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విఠల్ గౌడ్, మోగుల గౌడ్ మాట్లాడుతూ... పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడని, మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడని, గెరిల్ల సైన్యంతో తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను, చెక్ డాంలను నిర్మించాడని తెలిపారు. జై గౌడ్ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షుడు పండరి గౌడ్ మాట్లాడుతూ... ఎల్లమ్మకు పరమ భక్తుడు కావడంతో హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడని తెలిపారు. లండన్ కేంబ్రిడ్జ్ యునివర్సిటీ పాపన్న మహారాజ్ చరిత్రపై అధ్యయం చేయించి సర్దార్ పాపన్న ముఖచిత్రంతో రెండు పుస్తకాలలో (ది న్యూ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా, ది సోషల్ హిస్టరీ ఆఫ్ ది డెక్కన్) చరిత్రను ముద్రించిందని, "విక్టోరియా అండ్ ఆల్బర్ట్" మ్యూజియంలో పాపన్న మహారాజ్ శాశ్వత శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సభ్యులు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, గౌడ సోదరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



**ముస్తాబాద్ ఆగస్టు 18 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల గూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మ గౌడ్ , సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శనీయమని తన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలని పాపన్న చరిత్ర భావితరాలకు అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ , గూడెం సంఘ అధ్యక్షులు అంజా గౌడ్, లింగంపల్లి ఎలా గౌడ్ , ఇడుగుల సంతోష్ గౌడ్, దేవగౌడ్ ఎంజాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, చైర్మన్ తల రాణి నర్సింలు, మాజీ సర్పంచ్ చిట్లేని శ్రీనివాసరావు, అంజన్ రావు, బొంపల్లి సురేంద్రరావు, వివిధ కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గోదావరి తీరాప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలి



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 18,(జనం సాక్షి)** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి కి వరద నీరు పోటె త్తడం తో మంగళవారం నాడు ఎర్ద%శీ%డి గోదావరి ప్రవాహాన్ని తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ ఎండీ సలీమ్ , ఎస్సై అనిల్ పరిశీలించారు. భారీ వర్షా ల దృష్ట ఎస్సారెస్పీ గేట్లు తెరిసినందున అప్రమత్తంగా ఉండాలని పశువుల కాపలాదారులను, చేపలు పట్టే వారిని గోదావరి వైపు వెళ్ళవద్దని, గ్రామ మైకులో చాటింపు చేయుమని కార్యదర్శికి చూచించారు. వరదలు ఎక్కువైతే ముంపుకు గురు అయ్యే కాలనీ వాసులను (ఫాల్డ్ సెంటర్) హై స్కూల్ లో ఉంచుటకు ఏర్పాట్లు చేశారు. ఆర్ ఐ రమేష్, గ్రామ కార్యదర్శి మనోజ్, కారోబార్ రతన్, సిబ్బంది గంగాధర్ తదితరులు ఉన్నారు.

## భోగేశ్వర ఆలయం ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు



**గాంధారి , ఆగస్టు 18 (జనం సాక్షి)**గాంధారి మండలంలోని హమాలి యూనియన్ ఆధ్వర్య ంలో భోగేశ్వర మందిరం విగ్రహాలను సోమవారం సాయంత్రం గ్రామంలో ఊరేగింపు నిర్వహిం చారు ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి సోమవారం ఆలయం లో ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నదానం నిర్వహి స్తారు అనంతరం సాయంత్రం భోగేశ్వర మందిరం ఆలయ ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్ర మంలో కొత్తూరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాయితీ పై వ్యవసాయ పనిముట్లు



**వేములవాడ గ్రామీణం ఆగస్టు 18 (జనంసాక్షి):** వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు గ్రామీణ వ్యవసాయ అధికారిని వినీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు 60:40 వాటాల చొప్పున అమలు చేసే ఈ పథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, ట్రాక్టర్ తో నడిచే పరికరాలు డిస్క్ హారో, నాగళ్ళు, రోటవేటర్లు, విత్తనాలు వేసే యంత్రం, పవర్ వీడర్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, గడ్డి చుట్టలు చుట్టే యంత్రం వంటి సుమారు 187 పనిముట్లు రాయితీలో అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. సన్న చిన్న కారు, మహిళా, %ాజ , ా% రైతులకు 50 శాతం రాయితీ, మిగిలిన రైతులకు 40 శాతం రాయితీ కలదన్నారు. కనీసం 1 ఎకరం వ్యవసాయ భూమి ఉండి, మట్టి పరీక్ష పత్రం కలిగి ఉన్న రైతులు అర్హులని పేర్కొన్నారు.ఈ పరికరాలు కావాలనుకునే రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ట్రాక్టర్ పరికరాల కొరకు ఆర్ సి, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో కూడిన దరఖాస్తు ఫారం తో మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయం లో ఈ నెల 23 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ధరలలో లబ్ధి దారులను మండల కమిటీ అనగా మండల వ్యవసాయ అధికారి, మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్ కలిసి విధి విధానాలను అనుసరించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఏమైనా సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

## రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం



**వేములవాడ గ్రామీణం, ఆగస్టు 18 (జనం సాక్షి):**వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 40 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి, ఆపరేషన్ అవసరమైన ఆరుగు రిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ చేయించుకునే వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేయనున్నట్టు రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోలిపాక నరసయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీపీ, షుగర్, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు, ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్స ర్‌పై కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు జాగృతి కల్పిం చడానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుం టుందని తెలిపారు. సేవాభావంతో గ్రామాల్లో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి సహకరించే కార్యక్ర మాల్లో యువత కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరానికి మంచి స్పందన లభించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రేకుర్తి కంటి దవాఖాన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్య త్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్ ట్రెజరర్ తోట శేఖర్, చార్టెడ్ అధ్యక్షుడు గోస్కుల రవి, రోమాల ప్రవీణ్, అడ్డిక జైపాల్ రెడ్డి, దాన తిరుపతి, పసుల అంజయ్య, గోపు రమేష్, సుంకరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేజంగ్ల రజ్ కలశ యాత్రకు ఘన స్వాగతం పలికిన యాదవ నేతలు



**సుల్తానాబాద్,ఆగస్టు 18(జనంసాక్షి) :** అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న బీహార్ రాష్ట్రం లోని చాప్ర నుండి ప్రారంభమైన రేజంగ్ల రజ్ కలశ యాత్ర సుల్తానాబాద్ కు చేరడంతో సోమవారం యాదవ నేతలు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పాదయాత్ర చేస్తున్న నాయకులను శాలువతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్,బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కూ కట్ల నాగరాజు, జిల్లా నాయకులు మారం తిరుపతి, సంద వేణి రాజేందర్, టి ఓదెలు,తాత సదానందం యాదవ్, చిట్టవేణి సదయ్య, మేకల కార్తిక్ యాదవ్, ఆవుల శ్రీనివాస్, ఆసరి రాజయ్య, ఆసరి రాయమల్లు, మెండేశంకరయ్య,ఓజ్జసంపత్ యాదవ్, పల్లె తిరుపతి, కూకట్ల చంద్రకళ, బండ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్ మాట్లాడుతూ 1962లో భారత్ చైనా మధ్య జరిగిన యుద్ధంలో యాదవ శౌర్య యోధులు 114 మంది వీర మరణం పొందార ని, వారి ని స్మరించుకుంటూ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈ యాత్ర బయలుదేరిందని తెలిపారు. బీహార్ నుండి ప్రారంభమైన యాత్ర జార?ండ్ పశ్చిమ బెంగాల్ చత్తీస్గడ్, ఒడిస్సా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ పుదుచ్చేరి కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర గుజరాత్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ హర్యానా రాష్ట్రాలలో కొనసాగుతుందని గంట రాములు యాదవ్ తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



**సుల్తానాబాద్,ఆగస్టు 18(జనంసాక్షి) :** బహుజన చక్రవర్తి రాజ్యాధికార స్వాప్నికుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిఉత్సవాలలో భాగంగా, మండలం లోని రేగడి మద్దికుంట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బుర్ర శివకుమార్ గౌడ్ యువజన సంఘం అధ్యక్షుడు ఫోన్నం శ్రీనివాస్ గౌడ్ సంఘం డైరెక్టర్లు మార్క సుధాకర్ గౌడ్, పొన్నం వెంకటేశం గౌడ్ గట్టు శ్రీనివాస్ గౌడ్ ముంజల చందు గౌడ్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్,పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 18(జనంసాక్షి) :** తొగర్రా యి గ్రామంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కార్యదర్శి గడ్డం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కులాల సంఘాల నాయకుల మధ్య సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డంఅనిల్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న సామాన్య గీతా కార్మిక కుటుంబంలో పుట్టి 22 రాజ్యాలను జయించి చివరకు గోల్కొండ కోటను రాజధానిగా చేసుకుని ఏలిన చక్రవర్తిగా కీర్తింపబడ్డాడన్నారు. ఆనాటి కాలంలోనే ఆర్థిక సమానతను సామాజిక న్యాయాన్ని పాటించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. తన చరిత్రను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ట్యాంక్ బండ్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేయడం హర్షినియమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు అనిల్,కృతజ్ఞతలు తెలిపారు. ఆ మహనీయుని ఆశయ సాధన స్ఫూర్తిగా భావితరాలు పనిచే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు బొంగోని శంకరయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి దగ్గర నయా పైసా తీసుకోలే




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 18 (జనం సాక్షి) :** ఎవరి వద్ద నుంచి రూపాయి కూడా వసూలు చేయలేదని, తాను ఎక్కడికి పారిపోలేదని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ) ఛైర్మెన్ షణ్ముఖ లింగం అన్నారు. డిచ్ పల్లి సీఎంసి మెడికల్ కాలేజ్ వ్యవహారంలో కాలేజ్ ఛైర్మెన్ షణ్ముఖ మహాలింగం సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎంసి మెడికల్ కాలేజ్ లో నాలుగు నెలలుగా జరిగిన అవినీతి, అక్రమాలు నియామకాలపై స్పందించారు. ఎం/ఎస్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎంఎస్ఆర్) అనుభవజ్ఞులైన నిపుణులు, వైద్య నిపుణుల బృందం స్థాపించిందన్నారు. అక్టోబర్ 2024లో నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలోని సీఎంసి మెడికల్ కాలేజ్ నువివిధ దశల్లో రూ.200 కోట్లతో మళ్ళీ ప్రారంభించి కొనసాగించేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. ఐఎంఎస్ఆర్ ప్రయత్నాలతో 500 పడకల సీఎంసి ఆసుపత్రిని మే 25న రాష్ట్ర అధికారుల ఆమోదంతో ప్రజల కోసం తిరిగి ప్రారంభించామని గుర్తు చేశారు. ఏప్రిల్ 2025లో నిజామాబాద్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అజ్జా శ్రీనివాస్ అనే వ్యక్తి 200 మంది వైద్యుల నెట్ వర్క్ ఉందని చెప్పి 30 మందిని నియమించారని దానికి యజమాన్యం అనుమతి లేదన్నారు. ఎంసీఐ, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నియమిచాలని సూచించామని, కానీ డాక్టర్ అజ్జా శ్రీనివాస్, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో పని చేస్తున్న డాక్టర్ మంత్రి సుమంత్ పలువురు వైద్యులు తాత్కాలిక నియామకాలతో పనిలోకి తీసుకున్నామన్నారు. డాక్టర్ అజ్జ శ్రీనివాస్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి, ఫార్మసీ దుకాణాల నిర్వహణ, నిర్మాణ పనులు,వైద్య పరికరాల కొనుగోలు క్యాంపస్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కన్నెశారన్నారు. మూడు చెక్కులు రూ. 5 కోట్లకు ఇచ్చారని దీని కోసం డైరెక్టర్ పోస్టు ఇచ్చామని, కానీ చెక్కులు డ్రా చేయడానికి వెళితే చెక్కుల డ్రా కు అనుమతి ఇవ్వొద్దని లేటర్ ఇచ్చాడని తెలిపారు. గోపతి రవి కుమార్, బానోత్ ప్రీతి యాజమాన్యంలోని ములుగులోని మెస్సర్స్ బాలాజీ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి ఎ. శంకర చారి మధ్యవర్తిగా రూ.92 లక్షల విలువైన పాత వైద్య పరికరాలను కొనుగోలు చేసారని ఈ డబ్బు చెక్కుల రూపంలో చెల్లించామని వీటిలో రూ.72 లక్షల సామాగ్రి ఇంక అందివ్వలేదన్నారు. 8 వ తేది ఏప్రిల్ 2025 లో రూ.8884790 విలువైన పరికరాలను కొనుగోలు చేశారని సీఎంసి నుంచి తీసుకున్న వేకెంట్ చెక్కులను ఛైర్మెన్ అనుమతి లేకుండా అక్కడ అందజేశారని తిలపారు. దీనిపై ఆ కంపెనీ లీగల్ నోటీసులు జారీ చేయగా ఆ తరువాతనే అజ్జ శ్రీనివాస్ ను జూన్ 10న తొలగించారన్నారు. హైపవర్ కమిటీ చివరకు అజ్జ సర్టిఫికెట్లపై కూడా అనుమానాలు వ్యక్తం చేసింది. హెచ్పీఎస్,ఎన్ఎంసీ లు ???? శ్రీనివాస్ దరఖాస్తును తిరస్కరించాయన్నారు. చావనైనా చస్తా గానీ మెడికల్ కాలేజ్ నిర్వహిస్తానని,ఎవరి వద్ద నుంచి కూడా రూపాయి డబ్బులు వసూలు చేయలేదన్నారు. అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేరానని, నేను ఎక్కడికి పారిపోలేదని ఛైర్మన్ అప్రూవల్ లేకుండా 120 మంది నియామకం చేసారని, అర్హత లేని వారిని తొలగించామని అన్నారు.


## చదువుతో పాటు ఆటలు కూడా అవసరమే
### డీసీఈబీ కార్యదర్శి బీ. సీతయ్య



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 18 (జనం సాక్షి) :** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, చదువులో రాణించడానికి క్రీడల్లో నైపుణ్యం కూడా దోహదపడుతుందని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు లోను కాకుండా విద్యార్థులు యువత ఆటలతో పాటు చదువులో రాణించాలని డిసిఈబి సెక్రటరీ బి. సీతయ్య అన్నారు. సోమవారం నాడు సారంగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల క్రీడా విభాగానికి రెండు ఫుట్బాల్లు, రెండు వాలీబాల్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మేధావులు సమర్థులైన ఉపాధ్యాయులు, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ల్యాబ్లు ఐఎఫ్పి ఇలాంటి అధునాతన సదుపాయాలు ఉన్నాయని విద్యార్థులు వనరులను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. అనంతరం డీసీఈబీ కార్యదర్శి బీ. సీతయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు కృష్ణంరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**ఎడపల్లి, ఆగస్టు 18 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను గౌడ సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నయాబాదిలోని ఎల్లమ్మ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులు నటరాజ్ గౌడ్ మాట్లాడుతూ, భూస్వాములు, పెత్తందారులు అరాచకాలను అరికట్టడంతో పాటు గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగల్ సైన్యంపై దాడి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నటరాజ్ గౌడ్, మల్లాగౌడ్, రమణ గౌడ్, ప్రభాకర్ గౌడ్, ఆర్ ఎల్లా గౌడ్, ఆర్ స్వామి గౌడ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పాదయాత్ర భక్తులకు పండ్లను పంపిణీ చేసిన మందర్న రవి

బోధన్, ఆగస్టు 18 ( జనంసాక్షి ) : శ్రావణ సోమవారం సందర్భంగా సాలూర మండలం మంధర్న గ్రామం నుండి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ పెద్దలు యువకులు మంధర్న కాశీ విశ్వనాథ్ మందిరం నుండి బోధన్ లోని శివాలయం వరకు భక్తి- భజనలతో భారీ వర్షంలో సైతం పాదయాత్రగా తరలివెల్లగా వారికి మార్గమధ్యంలో భక్తులందరికీ సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్న రవి గారి ఆధ్వర్యంలో పండ్లు, తేనేటి విందు సేవను అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్, మండల కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న జయంతి వేడుకలు




**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 18,(జనం సాక్షి)** ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం బడుగుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్దార్ సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న వీరోచిత పోరాటాలను ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, లింగంపల్లి గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కోటి దేవారెడ్డి, గౌడ సంఘ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, రాజం గౌడ్, సంఘ సభ్యులు అబ్బురి ప్రకాష్, నేరెళ్ల రాజ్ కుమార్, అబ్బూరి ఆనంద్ రాజ్, ఆనంద్, శ్రీనివాస్, దశ గౌడ్, ఈమెల్ గౌడ్, రంజిత్, నేరెళ్ల అంజా గౌడ్, అబ్బూరు వేణు, వెంకటేష్ ఆకు రమేష్, సత్య నంద, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనం సాక్షి)**పోషన్ ట్రాకర్ యప్ లో ఫేస్ క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలనికలెక్టరేట్ ధర్నాలో కందూరి చంద్రశేఖర్ అన్నారు.తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ని బలోపేతం చేయాలంటే ప్రీ ప్రైమరీ స్కూలు పిఎం శ్రీవిద్యను అంగన్వాడి సెంటర్ లోనే కొనసాగించాలని.విద్య బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు ఇవ్వాలని అలాగే విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్లకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తోపాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిలబడి రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది కానీ దీని అమలుకు రాష్ట్ర ప్రభుత్వమే పూనుకుంటుంది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీనిని వ్యతిరేకించి అంగన్వాడి సెంటర్ లోనే ప్రి ప్రైమరీ స్కూలు పీఎం శ్రీ విద్యను అమలు జరిగేటట్టు చూడాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల పిల్లలలో చదువుతోపాటు ఆటలు పాటలు శారీరక ఎదుగుదల ఉండాలి కాబట్టి ఆ పద్ధతిలో పోషక ఆహారం అంగన్వాడి సెంటర్ లో సప్లై ఉంటుంది దీన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి సెంటర్ల అభివృద్ధి కొరకు కృషి చేయాలని వారు అన్నారు. అంగన్వాడి సేవలకు తప్పనిసరి చేసిన ఫేస్ క్యాప్చర్ విధానాన్ని తీసుకువచ్చి ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల మరియు గర్భిణి బాలింతల పౌష్టికాహారం తీసుకునే సందర్భంగా ఓషన్ ట్రాకర్ యాప్ లో కొత్తగా ఫేస్ క్యాప్చర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చి అందులో అంగన్వాడీ లబ్ధిదారుల నమోదు రెండు మార్గాల రామాయకరణ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల యొక్క వన్ టైం పాస్వర్డ్ ధ్రువీకరంలో లబ్ధిదారుల యొక్క ఆధార్ నంబరు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుందని మీ ఓటీపీ సమస్య ద్వారా లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పెడుతున్నారని గత ఆరు సంవత్సరాల క్రితం ఇచ్చిన 2జీబి ర్యామ్ గల మొబైల్ తో సిగ్నల్ రాక సైటు సరిగా రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఇచ్చిన టార్గెట్ పూర్తి కాక సూపర్వైజర్లు సిడిపిఓలు మెమోలు ఇస్తామని పేరుతో ఒత్తిడి తెస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఫేస్ క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన ప్రతి స్కీములను అంగన్వాడీ టీచర్ల కే అప్పజెప్పుతో పనిభారాన్ని పెంచుతున్నారని అందులో భాగంగానే డిఎల్ఓ డ్యూటీలను అంగన్వాడి టీచర్లకు మినహాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా అంగన్వాడి టీచర్లకు రిపోర్టింగ్ డిజిటలైజేషన్ సిస్టం అమలుకు ముందు అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు గాని లాప్టాప్ లు గాని 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్స్ ను ఇవ్వాలని వారు కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుధవారం అరుణ్ కుమార్, నర్సింలు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు బాబాయ్, లక్ష్మి, సవిత, కవిత, సునంద, సిద్దేశ్వరి, సుజాత, యాదమ్మ, పద్మ, హసీనా, స్రవంతి, శోభ, వజ్ర, రాజేశ్వరి, విజయ, రాజలక్ష్మి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాన్ని అందించడమే కాంగ్రెస్ లక్ష్యం



**కథలాపూర్, ఆగస్టు 18 (జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నీ శాలువాతో సన్మానించిన భూషణరావుపేట గ్రామ స్థానిక కాంగ్రెస్ నాయకులు.భూషణరావుపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిని చేకూర్చడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లు, అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 5 లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం,మరియు తక్షణ ఎల్ఓసిలు మంజూరు చేయడం, ఎవరైనా అనారోగ్యతో హాస్పిటల్లో చేరి ఆర్థికంగా కృంగి పోయిన వారున్నారో అట్టివారికి హాస్పిటల్లో అయినా ఖర్చు లో నుండి కొంత పైకాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కేటాయిస్తూ వారికీ ఇవ్వడం జరుగుతుందని దీనివల్ల ఆర్థికంగా కృంగిపోయిన కుటుంబాన్ని ఆదుకున్న వారం అవుతామని, ఇలా పేదల సంక్షేమర్థమై ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తోట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులిహోర ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంబల శంకర్, బీసీ సెల్ అధ్యక్షుడు లింగ గౌడ్, లతో పాటు స్థానిక నాయకులు గడ్డం చిన్నారెడ్డి, తలారి మోహన్, గడ్డం స్వామి రెడ్డి, వాకిటి రాజారెడ్డి, కూన అశోక్,తిరుపతి రెడ్డి, గోపిడి మధు, మరియు మండలంలోని పలు హోదాలు కలిగిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంజీరా బ్రిడ్జిని పరిశీలించిన అధికారులు

### 12.4 సెం.మీ వర్షపాతం నమోదు



**బోధన్, ఆగస్టు 18 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం ఖండ్ గావ్ వద్ద గల మంజీరా బ్రిడ్జిని సోమవారం అధికారులు పరిశీలించారు. ఈ మేరకు బోధన్ మండల తహశీల్దార్ విఠల్, ఎంపీడీవో మధుకర్, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డిలు అంతరాష్ట్ర బ్రిడ్జిని పరిశీలించడంతో పాటు పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. బోధన్ మండలంలో 12.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్టు బోధన్ మండల తహశీల్దార్ విఠల్ స్పష్టం చేశారు. అలాగే భారీ వర్షాలకు బోధన్ పట్టణంలో రెండు ఇండ్లు, మండలంలోని భవానిపేట్ గ్రామంలో రెండు ఇండ్లు కూలిపోయినట్లు ఆయన వివరించారు. మంజీరా పరివాహక ప్రాంత గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజావాణి. ప్రజల సమస్యల కోసమే

## సైదాపూర్ డిప్యూటీ తహసిల్దార్ నాగార్జున గౌడ్



**సైదాపూర్ ఆగస్టు 18 (జనం సాక్షి)** ఇకనుంచి ప్రతి సోమవారం ప్రజల సమస్యల కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సైదాపూర్ మండల డిప్యూటీ తహసిల్దార్ నాగార్జున గౌడ్ అన్నారు . ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు. సోమవారం సైదాపూర్ తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం నాగార్జున గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపతి, మండల వ్యవసాయ అధికారిని వైదేహి, ఎంపీఓ ఖాజా బషీరుద్దీన్, ట్రాన్స్కో శ్రీనివాస్,పశు వైద్యాధికారి విజేందర్ రావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారిని సుష్మ పాల్గొన్నారు

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**రాయికల్ ఆగస్టు 18(జనం సాక్షి):**రాయికల్ మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన ఎద్మల కొండల రెడ్డి యొక్క కుమారుడు ఐన ఎద్మల శ్రీ సాహిత్ 23 సం ,, లు అను వ్యక్తి డిగ్రీ చదువుతూ కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అవడంతో హైదరాబాదులో ఉండి డిగ్రీ పూర్తి చేయుటకు కోచింగ్ తీసుకుంటున్నాడు. అట్టి క్రమంలో తేదీ ఎనిమిదో నెల 17వ తారీకు రోజున ఉదయం 11 గంటలకు ఇంట్లో వారికి ఎవరికీ చెప్పకుండా హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చినందున తల్లిదండ్రులు చదువు విషయంలో మరియు చెప్పకుండా ఎందుకు ఇంటికి వచ్చినావు రేపు మేమే హైదరాబాద్ వచ్చేవారం కదా! అని మందలించడంతో తీవ్ర ఉద్రేకంతో మనస్థాపానికి లోనై ఇంటిలోని పంటకు పిచికారీ చేయుటకు అంతకుముందే తెచ్చిన పురుగుల మందు తాగడంతో, హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడు. ఇట్టి సంఘటనపై ఎద్మల కొండల్ రెడ్డి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# ఎడపల్లి మండలంలో ఎడతెరిపి భారీ వర్షాలు

## ప్రజలను అప్రమత్తం చేసిన రెవెన్యూ అధికారులు



**ఎడపల్లి, ఆగస్టు 18 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురవడంతో మండల ప్రజలు అతలాకుతులం అయ్యారు. అయితే మండల తహశీల్దార్ దత్తాద్రి మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ మేరకు మండలంలో 8.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు తహశీల్దార్ తెలిపారు. మండలంలోని మంగల్ పాడ్ గ్రామానికి చెందిన రెండు కుటుంబాలను పునరావాస కేంద్రంకు తరలించడం జరిగిందని అలాగే గ్రామంలో ప్రమాదాస్థితికి చేరుకున్న చెరువు వద్దకు ఎవరు వెళ్ళవద్దని హెచ్చరించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. భారీ వర్షాలకు అలీ సాగర్ రెండు గేట్లను ఎత్తిన ఇరిగేషన్ అధికారులు దిగువకు నీటిని వదిలారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సమృద్ధిగా వర్షం పడింది.

# ఇండియన్ స్పేస్ సాంకేతిక విద్యా రంగంలో ద్వితీయ బహుమతి పొందిన ఎస్ పి ఆర్ పాఠశాల విద్యార్థులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (జనం సాక్షి)**నేషనల్ స్పేస్ ఐడియాతన్ వికసిత్ భారత్ ఐఐటి అండ్ ఇస్రో తిరుపతి వారు నిర్వహించిన స్పేస్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్ ఎర్త్ అండ్ బియాండ్ 2025 అనే పోటీల్లో దేశంలో దేశంలోని 400కు పైగా పాఠశాలలు పాల్గొన్నాయి దీనిలో 100 పాఠశాలలు మాత్రమే ఎంపిక అయ్యాయి. దీనిలో భాగంగా స్మార్ట్ బిన్ క్యూ ఆర్ కోడ్ అనే అంశంపై ప్రాజెక్టు చేసి జాతీయస్థాయిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ పి ఆర్ విద్యార్థులు కౌశిక్ మరియు రాణా, మహాదేవ్ లు ఐ స్పేస్ ఫౌండర్ మరియు సీఈఓ సూర్య కమల్ పర్యవేక్షణలో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందారు. ఈ కార్యక్రమాన్ని ఇస్రో ఎన్ ఆర్ ఎస్ సి, హెచ్ ఎస్ ఎఫ్ సి, వంటి ప్రతిష్టాత్మక సంస్థలు మరియు ఐ స్పేస్ టెక్నాలజీ వారీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# భారీ వర్షాలకు పరవళ్ళు తొక్కుతున్న మంజీరా

## సాలూరు మండలంలో 3 సెం. మీ వర్షపాతం నమోదు



**బోధన్, ఆగస్టు 18 ( జనంసాక్షి )** : గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సాలూర మండల కేంద్ర శివారులోని తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు వద్ద మంజీరా నది పరవళ్ళు తొక్కుతుంది. ఈ మేరకు మంజీరా నది పాత బ్రిడ్జిపై నుండి ప్రవహించడంతో పర్యాటక కళ సంతరించుకుంది. దాంతో ఉమ్మడి మండలాల ప్రజలతో పాటు దూర ప్రాంతాల నుండి ఎంతోమంది ప్రజలు మంజీరా పరవళ్ళు చూసేందుకు తరలివచ్చారు. ఈ మేరకు సాలూరు మండలంలో మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని మంజీరా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని సాలూర మండల తహశీల్దార్ శశిభూషణ్ స్పష్టం చేశారు.

# పైప్ లైన్‌లో చిక్కుకొని వ్యక్తి మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 18 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామ శివారులో గల పైప్ లైన్ లో చిక్కుకొని దేశాయిపేట్ గ్రామానికి చెందిన రాజు (28) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బాన్సువాడ -బోధన్ జాతీయ రహదారిపై కల్వర్టు వద్ద నీరు ప్రవహించేలా ఏర్పాటు చేసిన పైప్ లో ఇరుక్కొని నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి శివారులో సోమవారం నస్రుల్లాబాద్ మండలం దుర్కి శివారులో కల్వర్టు వద్ద చేపలు పట్టేందుకు దేశాయిపేట్ గ్రామానికి చెందిన రాజు వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతూ రోడ్డు పనుల్లో భాగంగా అమర్చిన పైప్లో రాజు ఇరుక్కున్నాడు. దీంతో బయటపడే అవకాశం లేకపోవడంతో నీట మునిగి మృతి చెంది ఉంటాడని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



**నాగిరెడ్డిపేట,ఆగస్టు 18 (జనంసాక్షి)** : మండలంలోని అచ్చయపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సోమవారం మండల ప్రత్యేక అధికారి ఏడిఏ ఇంద్రసేన్ ,స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 315 ఇండ్లు మంజూరుకాగా 210 గ్రౌండ్ లెవెల్,66 బీస్మెట్ లెవెల్,06 రూఫ్ లేవల్,05 స్లాబ్ లెవెల్ కంప్లీట్ చేయడం జరిగి ందని తెలిపారు. లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం నాణ్యత చేపట్టి త్వరగా పూర్తి చేయాలనికోరారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి వెంకటరములు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

ముత్తారం ఆగస్టు 18(జనంసాక్షి)స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సోమవారం ముత్తారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్న గ్రామీణ ప్రాంతంలో అతిసాధారణ కుటుంబంలో జన్మించి బడుగు,బలహీన వర్గాల అధిపత్యం కోసం తిరుగుబాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి చంద్రమౌళి గౌడ్,గడ్డం శశిధర్ గౌడ్,బాలసాని రాజ్ కుమార్ గౌడ్, కేక్కర్ల మహేష్ గౌడ్,బాలసాని శ్రీకాంత్ గౌడ్,మల్యాల స్వామి,తిరుపతి,శంకర్, గడ్డం సంపత్,,తోపాటు తదితరులు పాల్గొన్నారు



# కొమ్ముకుట్టపై సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు



**సైదాపూర్ ఆగస్టు 18 (జనం సాక్షి)** సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామం కొమ్ము గుట్టలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాపన్న జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించి హైదరాబాదులోని సచివాలయం ముందు పాపన్న విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా జయంతి సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమం చేసి కొమ్ముకుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చటానికి అభివృద్ధి పనులను చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులకు బహుజన వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు.... ఈ కార్యక్రమంలో.. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్,హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మార్కెట్ చైర్మన్ కందితిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్నరాజు, గౌడ సంఘం నాయకులు బొంగోని శ్రీనివాస్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, పూదరి వేణు గౌడ్ బాలయ్య, గట్టు రాములు గౌడ్, గడ్డం మల్లయ్య, మార్కరాజు, తదితరులు పాల్గొన్నారు...

# గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు వరదల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసర పరిస్థితుల్లో100 డయల్ చేయాలి

## జగిత్యాల సీఐ సుధాకర్



**రాయికల్ ఆగస్టు 18(జనం సాక్షి):**రాష్టంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల శ్రీరామ్ సాగర్, కడెం ప్రాజెక్టు లలో నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరి అధికారులు ప్రాజెక్టుల నుండి దిగువకు నీటి విడుదల చేస్తున్న నేపథ్యంలో రాయికల్ మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలైన జగన్నాధపురం, నాయకపుగూడెం గోశాల, గ్రామాలను జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, రాయికల్ ఎంపీడీఓ చిరంజీవి, రాయికల్ ఎస్సై సుధీర్ రావు, సందర్శించినారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, మాట్లాడుతూ... కడెం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటితో ప్రాజెక్టులు నిండి, ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నందున దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు వరదల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని, అధికారులు అధిక నీటి విడుదల వరదల ప్రభావం గురించి సమాచారం ఇచ్చిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ చేయాలని తెలిపారు.

# జిల్లా బిజెపి

## ఉపాధ్యక్షుడిగా మల్లారం సంతోష్ రెడ్డి నియామకం



**ముస్తాబాద ఆగస్టు 18 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీలో ఉపాధ్యక్షునిగా నియామకం చేసిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి నియామకానికి సహకరించిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నా యొక్క ధన్యవాదాలు. తెలిపిన మల్లారం సంతోష్ రెడ్డి మరొకసారి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాకిచ్చిన బాధ్యతను జిల్లాలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విధిగా ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలుపుకుంటూ మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు



# సీనియర్ పాత్రికేయులకు ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 18,(జనం సాక్షి)**ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో డబ్బా గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నేరెళ్ల సుభాష్ గౌడ్, నేమూరి ఏసురత్నంలను డబ్బా గ్రామ గౌడ కులస్తులు సోమవారం ఘనంగా సాలువాతో సత్కరించారు. నేరెళ్ల సుభాష్ గౌడ్ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో, నేమూరి ఏసురత్నం ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల గౌడ కులస్తులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, లింగంపల్లి గంగాధర్, గౌడ సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, నేరెళ్ల అంజా గౌడ్, అబ్బూరి ఆనంద్ రాజ్, నేరెళ్ల రాజ్ కుమార్, అబ్బురి శ్రీనివాస్, కుంట ఆనంద్, అబ్బూరి దశ గౌడ్, అబ్బూరి చిన్న మల్లేష్, అబ్బూరి ప్రకాషతదితరులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గంభీరావుపేట ఆగస్టు 18 జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట తాహసిల్దార్ మారుతి రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ నర్మాల ఎగువ మానేరు రాత్రి మత్తడి దుంకె అవకాశం ఉన్నందున మానేరు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు



# సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం

- సర్వాయి పాపన్న గౌడ్ ను స్పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలి
- పలుచోట్ల సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు హాజరు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి) :** భారత తొలి తెలుగు విప్లవకారుడు మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నేటి తరానికి స్పూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. సామాజిక సమానత్వం.. బహుజనులకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న గౌడ్ అలుపెరుగని పోరాటం చేసిన వీరుడని కొనియాడారు. సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని చింతకుంట, రేకుర్తి చౌరస్తా, అల్గునూరు వంతెన వద్ద వెలిచాల రాజేందర్ రావు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ మహానీయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ... తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజుల్లో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన ఆ సమాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. అతి సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ నాడు మొగల్ చక్రవర్తుల వెన్నులో భయం పుట్టించిన ఘనుడు అని పేర్కొన్నారు. గోల్కొండ కోట పై జెండా ఎగరవేసిన బహుజనల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని కొనియాడారు. 1650 వ సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ ప్రస్తుత జనగామ జిల్లా కిలాషాపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ జన్మించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ ఉపాధి రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేందుకే 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, గౌడ సంఘం నాయకులు, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మరి కొన్ని రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు
- లోతట్టు ప్రాంత నివాసితులు జాగ్రత్తలు తీసుకోవాలి
- గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసర సమయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**మెట్పల్లి, ఆగస్టు 18,(జనం సాక్షి) :** జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగడానికి వీలు లేకుండా అవసరమైన సహాయక చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరారు. మరి కొన్ని రోజులపాటు భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాలు, గ్రామాలు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ఉదృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక అన్ని శాఖల అధికారుల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని కోరారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని



పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కాగా రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఒకవేళ ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. అంతే కాకుండా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు ఉంటాయని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న భారీ వరద నీటి కారణంగా ప్రాజెక్టు నిండి వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి వదిలి పెట్టారని జిల్లాలో గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సామాన్య ప్రజలు గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని కోరారు.

# పెద్దంపేటలో భూ సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ


**ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించే వరకు ప్రభుత్వ పథకాలు యధావిధిగా కొనసాగించాలి**

**మంథని ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన పెద్దంపేట తాజా మాజీ సర్పంచ్**



**మంథని, (జనంసాక్షి) :** ఆర్జి టు ఓసిపి శ్రీ సింగరేణి విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం మంగళ్ పల్లె పెద్దంపేట పట్టాలోని 1.20 ఎకరాల భూమి, అందులోని 52 ఇండ్లను ప్రజా ప్రయోజనాల నిమిత్తం తీసుకొనుటకు గాను సోమవారం మంథని ఆర్డీవో సురేష్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో నిర్వాసితుల జాబితాతో పాటు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన అర్హుల జాబితాను చదివి వినిపించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని, విచారణ జరిపి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్డిఓ సురేష్ ఈ సందర్భంగా భూ నిర్వాసితులకు తెలియజేశారు. ఈ గ్రామసభలో రామగిరి తాసిల్దార్ సుమన్ తో పాటు రెవెన్యూ అధికారులు, సింగరేణి ఎస్టేట్ విభాగం అధికారులు పాల్గొన్నారు. వకీల్ పల్లె ఫ్లాట్స్ లలో, జేఎన్టీయూ పక్కన తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇంటి స్థలాలు కేటాయించాలని లేదా పెంచికల్ పేట శివారు లో తమ పెద్దంపేట గ్రామానికి కేటాయించిన సమ్మక్క సారలమ్మ గద్దెల, పోచమ్మ గుడి పక్కన ఉన్న ప్రైవేటు పట్టా భూములను కొనుగోలు చేసి ఇంటి స్థలాల క్రింద ఇవ్వాలని పెద్దంపేట తాజా మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు ఆధ్వర్యంలో మంథని ఆర్డిఓ కు వినతి పత్రం సమర్పించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో చెల్లింపు అయ్యేవరకు తమ గ్రామంలోని భూ నిర్వాసితులకు ప్రభుత్వ పథకాలు యధావిధిగా అమలు చేయాలని, రేషన్ కార్డులు, ఓట్లు తొలగింపు నిలిపివేయాలని, కులం ఆదాయం తదితర సర్టిఫికెట్లు జారీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మాజీ ఎంపిటిసి బాకం రాజేశం, ఆకుల చంద్రమౌళి, ధర్మారావు, కామ శ్రీనివాస్ మొగిళ్ల గట్టయ్య బాకం శంకర్, బడుగు నర్సింగం, భాస్కర్ల తిరుపతి, రామచందర్ తో పాటు భూ నిర్వాసితులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల బిజెపి ఉపాధ్యక్షులుగా వెంకన్న



**కథలాపూర్,ఆగస్టు 18 (జనం సాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన కథలాపూర్ మండలం కు చెందిన శ్రీ రాచమడుగు వెంకన్న కి మండలంలోని బిజెపి కార్యకర్తలు మండల అధ్యక్షుడు మారుతి సీనియర్ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## భక్తులతో కిటకిడిలాడిన శైవక్షేత్రాలు



**నాగిరెడ్డిపేట,ఆగస్టు 18 (జనంసాక్షి) :** శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని మహిమాన్విత శైవ క్షేత్రమైన తాండూర్ త్రిలింగ రామేశ్వర దేవాలయంలో భక్తులకు కిక్కిరిసిపోయారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేయడం జరిగింది. కామారెడ్డి,నిజామాబాద్, మెదక్,మహారాష్ట్ర,కర్ణాటక తదితర ప్రదేశాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరై తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. గ్రామ పురోహితులు ఋగ్వేద పండితులు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో చందన లేపం ప్రత్యేక పూజలు భజనగానలు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు, ఆలయ పూజారి మల్లికార్జున్ పాల్గొన్నారు.